## తాజ్ పూర్ గ్రామంలో స్వచ్ఛ భారత్



**మన తొలివెలుగు, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచి ప్రజల ఆరోగ్య భద్రతను కాపాడాలనే లక్ష్యంతో సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలో గడపగడపకు తిరిగి ప్రజలకు చెత్త వేరు చేసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రతి ఇంటి నుంచి వచ్చే చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి గ్రామపంచాయతీ చెత్త సేకరణ వాహనానికి అందించాలని సూచించారు. తడి చెత్తలో మిగిలిన ఆహార పదార్థాలు, కూరగాయల వ్యర్థాలు, పండ్ల తొక్కలు, మాంసాహార వ్యర్థాలు ఉంచాలని, పొడి చెత్తలో ప్లాస్టిక్, కాగితాలు, అట్టపెట్టెలు, లోహపు వస్తువులు వేయాలని తెలిపారు. శానిటరీ చెత్తలో డైపర్లు, శానిటరీ ప్యాడ్లు, న్యాప్‌కిన్లు, ప్రత్యేక హానికర చెత్తలో పెయింట్ డబ్బాలు, పురుగుమందుల డబ్బాలు, గడువు ముగిసిన మందులు, వాడిన సిరంజీలు, ఇతర రసాయన వ్యర్థాలను వేరు చేయాలని గ్రామస్తులకు వివరించారు. గతంలో ఆర్ఎస్‌కే ఫౌండేషన్ ద్వారా ప్రతి ఇంటికి అందజేసిన తడి, పొడి చెత్త డబ్బాలను వినియోగించి చెత్తను సక్రమంగా అందించాలని కోరారు. అలాగే గ్రామంలోని చెత్త సేకరణ బిన్‌లను సద్వినియోగం చేసుకుంటూ ప్లాస్టిక్ రహిత, పరిశుభ్రమైన గ్రామంగా తాజ్‌పూర్‌ను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నిబంధనలు ఉల్లంఘించి ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తే సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించి జరిమానా విధిస్తామని హెచ్చరించారు. సూచించిన విధంగా చెత్తను వేరు చేసి గ్రామపంచాయతీకి సహకరించే కుటుంబాలకు ప్రత్యేక గుర్తింపు, ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నర్సింగ్‌రావు, ఉపసర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, మహ్మద్ గాలిబ్ యాకుబ్, బొమ్మారపు రామకృష్ణ, బొమ్మారపు లక్ష్మీ బాలరాజు, బీట్కూరి మహేష్, వరిగంటి మానస నాగరాజు, షేక్ అహ్మద్, ఎఫ్ఏ రామస్వామి, ఆశ కార్యకర్త అరుణ, కారోబార్ సుగుణాకర్, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## చారిత్రాత్మకమైన శివగంగ ఆలయం సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్ తో సతమతమవుతున్న ప్రజలు, భక్తులు



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** చారిత్రాత్మకమైన శివగంగ ఆలయం సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్ ఉండడంతో దుర్వాసనతో, దోమలతో డంపింగ్ యార్డ్ సమీపంలో ఉన్న ప్రజలు, శివాలయానికి వచ్చి వెళ్లే భక్తులు సతమతమవుతున్నారని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గడగూటి మహేందర్ ముదిరాజ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రం 1వ వార్డులో శివాలయం, ప్రజల నివాసాల మధ్యలో ఉన్న డంపింగ్ యార్డ్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ దుర్వాసన రావడం, దోమలు వృద్ధి చెందుతున్నాయి. అవి కుట్టడంతో వివిధ రోగాల బారిన పడతామని డంపింగ్ యార్డ్ సమీపంలోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. శివగంగ ఆలయానికి భక్తులకు వెళ్తుంటే భరించలేని దుర్వాసన వస్తుందని భక్తులు కూడా ఇబ్బంది పడుతున్న ఎవరు పట్టించుకోవడంలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ విషయంలో గ్రామపంచాయతీ పాలకవర్గం పట్టించుకోకపోవడం శోచనీయంగా ఉందన్నారు. తక్షణమే డంపింగ్ యార్డ్ ఇక్కడి నుంచి తొలగించాలని ఇక్కడ చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని ఆయన గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని కోరారు. ఇది వర్షాకాలం వర్షాలు పడి దుర్వాసన మరింతగా పెరుగుతుందని తక్షణమే గ్రామపంచాయతీ జోక్యం చేసుకొని సమస్యను పరిష్కారం చేయాలని కోరారు. చెత్తాచెదారాన్ని తొలగించాల్సిన గ్రామపంచాయతీ సిబ్బంది ఇక్కడ చెత్త వేసి డంపింగ్ యార్డ్ గా మారిస్తే ఎలా అని ప్రశ్నించారు. ప్రజలకేం సందేశమిస్తున్నారని ఆయన అన్నారు.

## గుంతలమయమైన రోడ్లను వెంటనే బాగు చేయాలి



**మన తొలివెలుగు మోత్కూర్ ప్రతినిధి పబ్బు ప్రవీణ్** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాజన్నగూడెం నుండి మోత్కూర్ వరకు తీవ్ర గుంతలమయంగా మారిన ప్రధాన రహదారిని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శుక్రవారం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రహదారి దుస్థితి వల్ల వాహనదారులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్న మంత్రి, వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టి ప్రయాణానికి అనువుగా మార్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.బాధిత కుటుంబానికి పరామర్శ అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దత్తప్పగూడెం గ్రామానికి వెళ్లి, ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మాజీ ఎంపీటీసీ కుమారుడి కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... చేతికి వచ్చిన కొడుకు అకాల మరణం చెందడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై సానుకూల స్పందన మంత్రి పర్యటన సందర్భంగా మోత్కూర్ జర్నలిస్టులు ఎస్.ఎన్. చారి, కాయితాల నర్సిరెడ్డి, వెలిమినేటి జహంగీర్, మోత్కూర్ ప్రదీప్ శర్మ, విలేకరులు కలిసి వినతిపత్రం అందజేశారు. గతంలో తమకు కేటాయించిన ఇళ్ల స్థలాలను వెంటనే స్వాధీనం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టుల వినతిపై తక్షణమే స్పందించిన మంత్రి, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డికి ఫోన్ చేసి మాట్లాడారు. ఇళ్ల స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించి విలేకరులకు స్థలాలు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు

**దేవరకొండలో సేవా కార్యక్రమాలతో ఘనంగా సంబరాలు**



**మన తొలివెలుగు, తెలంగాణ బ్యూరో ప్రతినిధి సాయి కిషోర్ కనుగుల :** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని దేవరకొండలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సేవా కార్యక్రమాలతో ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నాయక్, సీనియర్ నాయకులు వాజిద్ పాషా ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసిన అనంతరం కార్యకర్తలు కేటీఆర్ ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ మాట్లాడుతూ.. కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణ సాధించిన అభివృద్ధి అందరికీ తెలుసన్నారు. ఐటీ, పరిశ్రమలు, యువతకు ఉద్యోగాల్లో ఆయన పాత్ర కీలకమన్నారు. యువతకు ఆయన స్ఫూర్తి అని అన్నారు. సీనియర్ నాయకులు వాజిద్ పాషా మాట్లాడుతూ.. కేటీఆర్ యువతకు ఆదర్శమని, తెలంగాణ అభివృద్ధిలో ఆయన పాత్ర మరువలేనిదని, కేసీఆర్ నాయకత్వంలో, కేటీఆర్ కృషితో బీఆర్ఎస్ పార్టీ మరింత బలంగా ముందుకు సాగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్ప్ స్వచ్ఛంద సంస్థ సర్వసభ్య సమావేశం




**మన తొలివెలుగు, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్ :** సర్ప్ స్వచ్ఛంద సంస్థ సర్వసభ్య సమావేశం శుక్రవారం స్థానిక పెన్షనర్స్ భవన్‌లో సంస్థ అధ్యక్షురాలు డా. బీ. ప్రమీల అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి విజయ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో 2025--26 సంవత్సరంలో సంస్థ అమలు చేసిన కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోచంపల్లి మండలంలోని గ్రామాలలో మహిళలపై గృహహింస నివారణకు చేపట్టిన అవగాహన, శిక్షణ, సహాయ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. భువనగిరి మండలంలోని 6 గ్రామాలలో మహిళలు, బాలికల కోసం జెండర్ జస్టిస్ కార్యక్రమాల అమలు, కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాలతో పాఠశాలలు, సామాజిక మౌలిక సదుపాయాల అభివృద్ధి, సఖి సేవల సమన్వయం, అలాగే పట్టణ ప్రాంతాలలో రాత్రి ఆశ్రయం లేని నిరాశ్రయులకు అర్బన్ నైట్ షెల్టర్ సేవలు చేసినట్లు తెలిపారు. రానున్న కాలంలో పర్యావరణ పరిరక్షణ, మహిళలు మరియు పిల్లల సాధికారత, లింగ సమానత్వం, సామాజిక అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమానికి పీస్ ఎన్‌జీఓ అధ్యక్షులు కే. నిమ్మయ్య ముఖ్య అతిథిగా హాజరై సంస్థ సేవలను అభినందించగా రిటైర్డ్ ఎమ్మార్వో మోహన్ రెడ్డి, సర్ప్ సంస్థ వ్యవస్థాపకులు బీ. సుదర్శన్, బీ. రామచంద్రయ్య, సంస్థ పాలక మండలి సభ్యులు, సాధారణ సభ్యులు పాల్గొన్నారు.

## వరికి బదులు ఆరుతడి పంటలే మేలు!

**-ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వర్షపాత లోటు**

**-రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలి**

**-వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.అశోక్ కుమార్**



**మన తొలివెలుగు మోత్కూర్ ప్రతినిధి పబ్బు ప్రవీణ్** ఎల్‌నినో ప్రభావంతో మండలంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున, రైతులు అందుబాటులో ఉన్న నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.అశోక్ కుమార్ సూచించారు. శుక్రవారం ఆత్మకూర్(యం) మండలంలోని రాఘవాపురం గ్రామపంచాయతీ ఆవరణలో రైతులకు ఎల్‌నినో వాతావరణ పరిస్థితులు, వర్షాభావ సమయాల్లో అనుసరించాల్సిన సాగు పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత పంటకాలంలో మండలంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైందని తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లో రైతులు సాగు ప్రణాళికలను మార్చుకుని, ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని కోరారు. ఒక ఎకరం వరి పంటకు ఉపయోగించే నీటితో మూడు నుంచి నాలుగు ఎకరాల వరకు ఆరుతడి పంటలను సాగు చేయవచ్చని,వరికి బదులుగా కందులు, పొద్దుతిరుగుడు, జొన్నలు, ఆముదం వంటి ఆరుతడి పంటలతో పాటు కూరగాయలు సాగు చేసుకోవచ్చని తెలిపారు. నీటి వనరులు ఉన్న ప్రాంతాల్లో వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేపట్టవచ్చని పేర్కొన్నారు. ఒక ఎకరం వరి నీటితో రెండు ఎకరాల్లో ఆయిల్ పామ్ పండించవచ్చని, ప్రభుత్వం దీనికి అందిస్తున్న సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎరుకల యతీశ్వర్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి, స్థానిక రైతులు పురుషోత్తం, నయిమ్, నర్సింహారెడ్డి, జాఫర్, ఆనంద్, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన ఉద్యమకారులను గుర్తించాలి



**మన తొలివెలుగు, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో :** తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమాల్లో పాల్గొన్న నిజమైన ఉద్యమకారులను గుర్తించి న్యాయం చేయాలని కోరుతూ 'తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ' శుక్రవారం టీజేఏసీ చైర్మన్, టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు కోదండరాంకు వినతిపత్రం సమర్పించింది. రాజకీయాలకు అతీతంగా వనపర్తి జిల్లా వ్యాప్తంగా సేకరించిన అర్హుల జాబితాను అందజేసినట్లు టీజేఏసీ కన్వీనర్ టి.గాంధీ, అక్కల బాబుగౌడ్ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఇవ్వాలని వారు కోరారు.

## మోదీ, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి:

**చిట్టి రాజుల నరసింహ**




**మన తొలివెలుగు, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో :** నీట్ పేపర్ లీకేజీని నిరసిస్తూ ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌ను ఖండిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రేవల్లి సోషల్ మీడియా కన్వీనర్ చిట్టి రాజుల నరసింహ మాట్లాడుతూ.. విద్యావ్యవస్థలో పారదర్శకత లోపించినందుకు ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల పోరాటానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

## నాగర్‌కర్నూల్‌లో 'భారత్ బంద్' సక్సెస్




**మన తొలివెలుగు, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో :** వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల (ఏఐఎస్ఎఫ్. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ) జాతీయ పిలుపు మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన భారత్ బంద్ విజయవంతమైంది. శుక్రవారం జిల్లాలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మూతపడ్డాయి. అనంతరం నాయకులు భారీ ర్యాలీ, నిరసన సభ నిర్వహించారు. ?ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు ప్రేమ్ కుమార్, తారా సింగ్ మాట్లాడుతూ.. నీట్ పరీక్షల్లో వరుసగా వెలుగు చూస్తున్న పేపర్ లీకేజీలు, అక్రమాలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో నిష్పక్షపాత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. విద్యా వ్యవస్థను ప్రైవేటీకరించే విధానాలను విడనాడి, ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని, లేనిపక్షంలో దేశవ్యాప్త ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు



**మన తొలివెలుగు, మోత్కూర్ ప్రతినిధి పబ్బు ప్రవీణ్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను మోత్కూర్ పట్టణంలో శుక్రవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక మహాత్మ జ్యోతిరావు పూలే చౌరస్తా వద్ద పార్టీ మండల అధ్యక్షుడు పోన్నెబోయిన రమేష్, పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ.. రాష్ట్ర పారిశ్రామిక, ఐటీ రంగాల ప్రగతికి కేటీఆర్ అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి, మాజీ రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కొండ సోంమల్లు, జిల్లా నాయకుడు మర్రి అనిల్ కుమార్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, నాయకులు తీపిరెడ్డి మేఘరెడ్డి, సత్యం గౌడ్, గిరగని శ్రీను, దాసరి తిరుమలేష్, దబ్బటి శైలజ, కూరెళ్ల పరమేష్, పానుగుల్ల విష్ణుమూర్తి, పురుగుల మల్లయ్య, సామ పద్మారెడ్డి, కోక బిక్షం, అన్నందాస్ విద్యాసాగర్, మంచే గోవర్ధన్, మల్లం అనిత, కట్ట ఇంద్రజ్యోతి, చెడిపల్లి రఘుపతి,పబ్బు ప్రవీణ్, జంగ శివ, గనగాని రాజేష్, పోన్నెబోయిన మచ్చగిరి, బందెల శ్రీను, కూరెళ్ల రమేష్, మొరిగాల శీను, మరిగాల వెంకన్న, మలిపెద్ద మల్లారెడ్డి, కల్వల శోభన్, దండ్ల కళ్యాణ్, కొంపెల్లి మల్లేష్, పంజాల మహేందర్, దండ్ల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోయిలకొండ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డీ. జానకి



**మన తొలివెలుగు, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ప్రతినిధి ఎన్. హరీష్ :** ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన సేవలు అందించడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ డీ. జానకి స్పష్టం చేశారు. శుక్రవారం కోయిలకొండ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఆమె, స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసులు, శాంతి భద్రతల పరిస్థితిపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలని, మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యమిస్తూ పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే నేరాల నియంత్రణ, కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోయిలకొండ ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ ముట్టడించిన రైతులు

**మన తొలివెలుగు, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం అనంతారం గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద అనంతారం, తాజ్‌పూర్, హనుమాపురం, మన్నెవారి పంపు ప్రాంతాలకు చెందిన రైతులు భారీగా ఆందోళన చేపట్టారు. 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ సబ్‌స్టేషన్‌ను ముట్టడించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ప్రభుత్వం 24 గంటల విద్యుత్ ఇస్తామని చెప్పి ప్రస్తుతం ఉదయం 5.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు మాత్రమే త్రీఫేజ్ విద్యుత్ సరఫరా చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ పనులు పూర్తిస్థాయిలో సాగాలంటే 24 గంటల పాటు నిరంతర విద్యుత్ సరఫరా అవసరమని తెలిపారు. ధర్నాలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 12 గంటలకే పరిమితం చేసిందని ఆరోపించారు. మూడు రోజులలోగా 24 గంటల విద్యుత్ సరఫరా పునరుద్ధరించకపోతే భువనగిరి విద్యుత్ డీఈ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం రైతులు, ప్రజాప్రతినిధులు కలిసి విద్యుత్ శాఖ డీఈకు వినతిపత్రం సమర్పించి తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిందం మల్లికార్జున్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పల్లెపాటి హరిబాబు,



పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ గుమ్మడి సురేందర్ రెడ్డి, టీఆర్ఎస్ యువ నాయకుడు పోల ప్రవీణ్, వార్డు సభ్యుడు గుమ్మల గణేష్, చిగురు పల్లి సోమయ్య, తాజ్‌పూర్ ఉపసర్పంచ్ ఓరుగంటి కృష్ణ, సామల చంద్రమోహన్, పల్లెపాటి నర్సింహ, కొత్తపెల్లి కిషన్ రైతులు చింతల నర్సిరెడ్డి, బద్దం మల్లారెడ్డి, మచ్చగారు వెంకటేష్, కావడి నవీన్, మన్నే వారి పంపు పైళ్ల కొండల్ రెడ్డి, బొమ్మరపు బాలరాజు, మహేష్, యాకూబ్, మహమ్మద్, చింతల మహేందర్ , బండిరాల మహేష్, కావడి ఆగులు , కొయ్యడ లక్ష్మయ్య , మాదిరే కొమురయ్య, కావడి ఎల్లేష్ ,గుజ్జ నరసింహ, పల్లెపాటి లింగం, మేడ బోయిన శ్రీశైలం, కొలిచేలిమి చిన్న, మేడబోయినా నరేష్ మచ్చ సత్తయ్య పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీ వల్ల దేశంలో లక్షలాది మంది అమాయక విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది. భవిష్యత్తు అంధకారం అవుతుంది





**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** నీట్ పేపర్ లీకేజీ వల్ల దేశంలో లక్షలాది మంది అమాయక విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది. ఇది కేవలం ఒక పరీక్ష మాత్రమే కాదు ఒక తరం విద్యార్థుల కలలను, ఆశయాలను నాశనం అవుతుందని మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్ అన్నారు. నీట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీకి నిరసనగా సుభాన్ యాదవ్ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ పిలుపు ప్రశాంతంగా జరిగింది. బంద్ పిలుపులో భాగంగా నియోజకవర్గంలోని పలు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మూతపడగా, తెరచి ఉన్న కొన్ని పాఠశాలలు, కళాశాలలను కాంగ్రెస్ పార్టీ, ఎన్ఎస్?యూఐ నాయకులతో కలిసి మూసివేయించారు. ఈ సందర్భంగా నాదర్‌గుల్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బంద్ నిర్వహించకపోవడంతో, నాయకులు అక్కడికి చేరుకుని పాఠశాల ముందు నిరసన ప్రదర్శన చేపట్టారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దని నినాదాలు చేస్తూ యాజమాన్యంతో మాట్లాడి స్కూల్‌ను మూసివేయించారు. బంధు కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు జగన్, బడంగ్ పేట్ డివిజన్ అధ్యక్షుడు అశోక్, హాజరై బందు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీటి పరీక్ష వెంటనే రద్దుచేసి మళ్ళీ నిర్వహించాలని డిమాండ్ చేశారు . సీబీఐ తో నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని అన్నారు. పేపర్ లీక్ దోశులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. విద్యార్థులకు ఉచితంగా రీ ఎగ్జామినేషన్ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. బందు కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మహేశ్వరం సోషల్ మీడియా కన్వీనర్ వెంకటేష్ గౌడ్, నాయకులు లింగారెడ్డి, శివ, కుమార్, అరవింద్, రజినీకాంత్, నర్సింగ్, మాణికంఠ, నాగరాజు, శ్రీకాంత్, ఎన్ ఎస్ యు ఐ నాయకుడు దీక్షిత్ తో పాటు యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్?యూఐ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాల కోసం కేటాయించిన సర్టిఫికెట్స్ ఇచ్చిన భూములో ఇంటి జాగాలు చూపించాలి.

సిపిఎం చిన్నతుండ్ల గ్రామ కమిటీ

**మన తొలి వెలుగు ఇబ్రహీంపట్నం ప్రతినిధి సిహెచ్ రాజు,** భారత కమ్యూనిస్టు పార్టీ ( మార్క్సిస్టు ) , చిన్నతుండ్ల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక యాచారం తహసీల్దార్ అయ్యప్పకు వినతిపత్రం అందించారు. చిన్నతుండ్ల గ్రామంలోని 327 సర్వే నెంబర్లో గల 5 ఎకరాల 10 గుంటల భూమి గతంలో 1983 లో 121 గజాల చొప్పున ఇండ్ల స్థలాలు ఇవ్వడం జరిగింది అలాగే 2006 లో మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి , మాజీ ఎమ్మెల్యే మస్కు నర్సింహ సమక్షంలో అట్టి 121గజాల స్థలం కాస్త 60గజాల కు కుదించి 167 మందికి పట్టా సర్టిఫికెట్లు కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు.కానీ నేటికీ ఆ యొక్క స్థలాలు కాగితాలకే పరిమితమైన తప్ప పేదవారికి చెందలేదు. గతంలో కిషన్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వారికి కూడా వినతి పత్రం ఇవ్వడం జరిగింది వారు కూడా సానుకూలంగా స్పందించి ఇళ్ల జాగలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది ,ఇప్పుడు ఉన్నటువంటి సమయంలో గెలిచిన ఆరు నెలల సమయంలోనే ఆ యొక్క భూమిలో పేదవారికి ఇండ్ల స్థలాలు చూపించి ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అందుకు ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి హామీ నిలబెట్టుకోవాలని పేద ప్రజల తరుపున సిపిఎం పార్టీ కోరుతుందన్నారు . అనేకసార్లు కేవలం వినతి పత్రాలకు ,



హామీలకే పరిమితం అవుతునవి కానీ పేదవారికి మాత్రం ఇండ్ల జాగలు ఇవ్వడంలో ప్రతి ప్రభుత్వం విఫలం అవుతూనే ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆ ఐదు ఎకరాల 10 గుంటలలో పేదవారికి ఇంటి జాగాలు చూయించి ఇందిరమ్మ ఇల్లు కట్టించాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం డిమాండ్ చేస్తున్నామని అన్నారు. లేనిపక్షంలో మరోసారి పేద ప్రజల కోసం కేటాయించిన ఇండ్ల స్థలాలు పేదలకు ఇచెంతవరకు సిపిఎం పార్టీ పోరాటానికి సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నన్ని మని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఇండ్ల స్థలాల కోసం సోమవారం రోజు చలో కలెక్టరేట్ పిలుపు ఇవ్వడం జరిగింది గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శులు మస్కు మహేందర్ , మస్కు భగత్, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు విజయ్ కుమార్,సామర్తి జగన్ , కే వినోద్ కుమార్, నాగని నరసింహ, బోత్ర కుమార్, సామర్తి సత్తయ్య, నాగని అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ ఫారంలో నింపిన వివరాలతో ఫారం తిరిగి ఇస్తేనే ఓటు హక్కు భద్రంగా ఉంటుంది

**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ ఫారంలో నింపిన వివరాలతో ఫారం తిరిగి ఇస్తేనే ఓటు హక్కు భద్రంగా ఉంటుందని జల్ పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వెంకట్రావు తెలిపారు. జల్ పల్లి సర్కిల్ 65వ డివిజన్ శ్రీరాం కాలనీ గవర్నమెంట్ స్కూల్లో నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రతి ఒక్క ఓటు ప్రత్యేకంగా పలకరిస్తూ ప్రతి ఒక్కరికి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎన్యూమరేషన్ ఫారాలను తిరిగి ఇవ్వాలని ఇస్తేనే ఓటు హక్కు భద్రంగా ఉంటుందని తెలిపారు. ఓటర్లు నింపిన ఫారాలను తిరిగి స్వీకరిస్తున్నారా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.



ఫారాల పంపిణీ, స్వీకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. బీఎల్‌వోలు సేకరించిన ఫారాలను ఎప్పటికప్పుడు డిజిటలైజ్ చేయాలని, డిజిటలైజేషన్ ప్రక్రియను ఆపరేటర్లు అత్యంత అప్రమత్తంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కెంచే లక్ష్మీనారాయణ . రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు. మస్న రవికుమార్, జల్ పల్లి బీజేపీ అధ్యక్షుడు మనోజ్ కుమార్, బీఎల్ఏ, బీఎల్ఓ లు పాల్గొన్నారు

## యువతీ అదృశ్యం



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** హాస్టల్లో ఉంటున్న ఓ యువతి హాస్టల్ నుండి కాలేజీకీ వెళ్తున్నాను వెళ్లి అదృశ్యమైన సంఘటన పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,అశ్వరావుపేట కు చెందిన మేక వెన్నెల ( 18) ఇంటర్న్‌షిప్ కోసం గత 20 రోజులు క్రితం పోలీస్ స్టేషన్ పరిధిలోని తుక్కుగూడకు వచ్చి శ్రీ వరసిద్ధి వినాయక బాలికల హాస్టల్‌లో చేరి ఓ కళాశాలలో డిప్లమా కోర్సులో జాయిన్ అయింది. తన కళాశాల నుండి సుమారు రెండు రోజుల క్రితం, తన స్నేహితురాలి మొబైల్ ఫోన్ ద్వారా తన సొంత మొబైల్ ఫోన్ పాడైపోయిందని ఆమె తన కుటుంబ సభ్యులకు తెలియజేసింది. ఈ నెల 23 న సాయంత్రం సుమారు 7:00 గంటలకు, ఫిర్యాదిదారుని మేనత్త లక్ష్మి, వెన్నెలతో మాట్లాడటానికి ఆమె స్నేహితురాలు నవ్యకు ఫోన్ చేయగా వెన్నెల ఉదయం తన ఇంటికి వెళ్తున్నానని తమకు చెప్పిందని నవ్య ఆమెకు తెలియజేసింది. హాస్టల్ నుండి బయలుదేరే ముందు, వెన్నెల 6302617305 అనే మొబైల్ నంబర్‌కు ఫోన్ చేసి, తాను ఇంటికి వెళు న్నానని చెప్పి, ఆ తర్వాత హాస్టల్ నుండి వెళ్లిపోయింది. వెంటనే, ఫిర్యాదుదారుని అత్త లక్ష్మి ఈ విషయాన్ని ఫిర్యాదుదారునికి తెలియజేసింది. ఆ తర్వాత, ఫిర్యాదుదారుడు 6302617305 అనే మొబైల్ నంబర్‌కు సంప్రదించడానికి ప్రయత్నించగా అది స్విచ్ ఆఫ్ చేయబడి ఉన్నట్లు తెలిసింది. వెంటనే ఫిర్యాదుదారుడు, కుటుంబ సభ్యులు వెన్నెల కోసం బంధువుల వద్ద ఇతర ప్రదేశాలలో వెతికారు, కానీ ఆమె ఆచూకీ పంపించలేదు. కనిపించకుండా పోయినందున, పైన పేర్కొన్న 6302617305 అనే మొబైల్ నంబర్‌ను ఉపయోగిస్తున్న వ్యక్తిపై ఫిర్యాదు దారుడు అనుమానిస్తున్నాడు. ఆమె కుటుంబ సభ్యుడైన ప్రవీణ్ కుమారు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కేటీఆర్ జన్మదిన పురస్కరించుకుని భక్తులకు అన్నదానం



**మన తొలి వెలుగు మోత్కూర్ ప్రతినిధి పబ్బు ప్రవీణ్** బిఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కోక బి.ఆర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం చెరువుగట్టు దేవాలయ ప్రాంగణంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.ఫౌండేషన్ ఛైర్మన్ కోక బిక్షం మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## భార్యతో గొడవపడి భర్త ఇంటి నుంచి బయటకు వెళ్లి అదృశ్యం



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా భార్య పుట్టింటికి పోవడంతో భర్త ఇంటి నుంచి బయటకు వెళ్లి అదృశ్యమైన సంఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై మహమ్మద్ సోహెల్ తెలిపిన వివరాల ప్రకారం మొహమ్మద్ ఆసిఫ్ అలీ(30) షాహిన్ నగర్ లోని ఆలైన్ హిల్స్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. కాస్మోటిక్ బిజినెస్ చేస్తున్నాడు. భార్యాభర్తల మధ్య చిన్న చిన్న వివాదాల కారణంగా మనస్పర్ధలు రావడంతో దాదాపు 15 రోజుల క్రితం తన భార్య అయిన ఫౌజియా బేగం తన పుట్టింటికి వెళ్లడం జరిగినది. అప్పటి నుండి ఆసిఫ్ ఫౌజియా బేగం ను కలవలేదు. ఫోన్ లో కూడా కాంటాక్ట్ చేయలేదు. కొన్ని రోజులు కనిపించకపోతే కొట్లాటలు సద్దుమణుగుతాయి అనే ఉద్దేశంతో ఫౌజియా పుట్టింటికి వెళ్ళినది. పుట్టింటికి వెళ్ళినప్పటినుంచి ఆసిఫ్ అలీ నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో ఈ నెల 20న మధ్యాహ్నం అందాజ 1:30 నిమిషాలకు ఫౌజియా ఇంటికి వచ్చి చూస్తే ఇంటికి తాళం వేసి ఉన్నది. ఫోన్ చేస్తే ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుంది. చుట్టుపక్కల వారిని ఆరా తీసి అడగగా ఆసిఫ్ దాదాపు పది రోజుల క్రింద ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయాడు అని తెలిసినది. తన భర్త యొక్క ఆచూకీ ఎంత ప్రయత్నించినా లభించకపోవడంతో బాలాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫౌజియా బేగం ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

